

సమావేశంలో మాట్లాడుతున్న ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు నీల గట్టయ్య

# ముదిరాజ్‌లంతా ఐక్యంగా ఉండాలి

- బండా ప్రకాశ్‌కు అండగా ఉంటాం..
- ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు నీల గట్టయ్య

జనగామ రూరల్, అక్టోబర్ 6: ముదిరాజ్‌లు ఐక్యంగా ఉండాలని ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు నీల గట్టయ్య కోరారు. శుక్రవారం ఆయన మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా చీఫ్ ప్రమోటర్, డైరెక్టర్ల ఎన్నికల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదిరాజ్‌లను విచ్ఛిన్నం చేయడానికి కొందరు ప్రయత్నిస్తున్నారన్నారు. వారి పన్నాగాలను తిప్పి కొట్టాలన్నారు. ముదిరాజ్‌లు కలిసికట్టుగా ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ముదిరాజ్‌లు ఐక్యంగా ఉండి హక్కులను సాధించుకోవాలన్నారు. నూతనంగా జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం డైరెక్టర్లుగా ఎన్నికైన వారికి అభినందనలు తెలిపారు. జిల్లామత్స్య పారిశ్రామిక సహకార సంఘం చీఫ్ ప్రమోటర్‌గా నీల రాజు, డైరెక్టర్లుగా నిమ్మల స్వామి, చిక్కుడు రాములు, భూర్ల శంకర్, యాట రాజు, వద్ది వెంకటయ్య, బోళ్ల రాఘవులు, మడికంటి కుమారస్వామి, తుపాకుల సంపత్, మారబోయిన సత్తయ్య, పిట్టల రాజులు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ సభ్యులు గాదె అనిల్, సంపత్, ఎల్లయ్య, చంద్రబాబు, లక్ష్మణ్, ఎల్లస్వామి తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న శివకుమార్

## బీఆర్ఎస్ నాయకుడి జన్మదిన వేడుకలు

రఘునాథపల్లి, అక్టోబర్ 6: సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షుడు పోకల శివకుమార్ జన్మదిన వేడుకలు మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు వారాల రమేశ్‌యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నామాల బుచ్చయ్య, శాగ సురేశ్, శివరాత్రి రాజు, కొంరయ్య,అరూరి శ్రీనివాస్, జేరిపోతుల మహేందర్, రేసు కుమార్, రాజిరెడ్డి, గడ్డమీది కిరణ్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## మండలానికి రూ.25లక్షల నిధుల కేటాయింపు

జనగామ రూరల్, అక్టోబర్ 6: ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి జనగామ మండలంలోని పలు గ్రామాల అభివృద్ధికి సుమారు రూ. 25 లక్షలు కేటాయించారని పీఏసీఎస్ చైర్మన్ నిమ్మతి మహేందర్‌రెడ్డి వెల్లడించారు. పెంబర్తికి రూ.10 లక్షలు, శామీర్‌పేటకు రూ. 4 లక్షలు, ఓబుల్ కేశ్వాపూర్‌కు రూ.5లక్షలు, సిద్దెంకి, ఎల్లంల, యశ్వంతాపూర్‌కు గ్రామానికి రూ. 2 లక్షల చొప్పున కేటాయించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సెవెల్లి సంపత్, తమ్మిశెట్టి సతీష్, ఎళ్ల సంతోష్‌రెడ్డి, కొమ్ము రాజు పాల్గొన్నారు.

## పీసీగా ఉద్యోగాలు సాధించిన ఒకే గ్రామ యువకులు



యార ఎల్లయ్య


స్టేషన్ ఘన్‌పూర్, అక్టోబర్ 6: మండలంలోని అక్కపల్లి గూడెంకు చెందిన ఇద్దరు యువకులు పోలీస్ కానిస్టేబుల్‌గా ఉద్యోగం సాధించారు. గ్రామానికి చెందిన యార శంకర్-రేణుక దంపతులు కుమారుడు యార రవి, యార కొమురెల్లి -ఎల్లమ్మ దంపతుల కుమారుడు యార ఎల్లయ్య ఇటీవల విడుదలైన పోలీస్ కానిస్టేబుల్ ఫలితాల్లో ఉద్యోగాలు సాధించారు. వారిని బీఆర్ఎస్ నాయకులు యార కొమురెల్లి, ఎం భూపాల్, యార రమేశ్, బొమ్మగళ్ల వేణు, గ్రామస్తులు అభినందించారు.



యార రవి

# 'పల్లా'ను కలిసిన బీఆర్ఎస్ నాయకులు

బచ్చన్నపేట, అక్టోబర్ 6 : ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డిని శుక్రవారం మండలంలోని సాల్వాపూర్ గ్రామ బీఆర్ఎస్ నాయకులు కలిశారు. ఎమ్మెల్యేగా బరిలో నిలుస్తున్నందుకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఆర్బీఎస్ జిల్లా అధ్యక్షుడు ఇర్రి రమణారెడ్డి ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన నాయకులు పల్లాను కలిశారు. బీఆర్ఎస్ గెలుపునకు కృషి చేస్తామని వారు ప్రకటించారు. ఈ సందర్భంగా పల్లా మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసుకుందామన్నారు. గ్రామాల్లో అన్ని వర్గాల ప్రజలతో కలిసి సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ప్రాధాన్యం ఇస్తామన్నారు. కార్యక్రమంలో గ్రామానికి చెందిన పలువురు సీనియర్, యువ నాయకులు పాల్గొన్నారు.



ఎమ్మెల్సీ రాజేశ్వర్‌రెడ్డితో సాల్వాపూర్ గ్రామ బీఆర్ఎస్ నాయకులు

### పుష్పగుచ్ఛం అందజేత

జనగామ చౌరస్తా : ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డిని శుక్రవారం హైదరాబాద్‌లో ఆర్యవైశ్య మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి జైన రమేశ్ కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కే తమ సంపూర్ణ మద్దతు అని రమేశ్ ప్రకటించారు.




**తెలుసుకుందాం**

1. భారతదేశంలో అత్యల్ప వర్షపాతం నమోదైన ప్రాంతం? • జైసల్మేర్
2. నోబెల్ పొందిన తొలి భారతీయ మహిళ? • మదర్ థెరిసా (1979)
3. అతిపెద్ద శాఖీయ మొగ్గ? • క్యాబేజీ

**ఈ పదమేంటి?**

ఇచ్చిన అక్షరాలను పెట్టి సరైన పదాన్ని కనుక్కోండి.



A L C R G I

**పదశక్తి**



కింది పదంలోని అక్షరాల సాయంతో ఎన్ని కొత్త పదాలను సృష్టించగలరో చూడండి.

Either

Ex : He

**మంచి మాట**

జీవితంలో మనం చేసే తప్పుల్ని గమనించేది ఇద్దరే! ఒకరు.. పరమాత్మ. ఇంకొకరు.. అంతరాత్మ!

• గౌతమ బుద్ధుడు



**టంగ్ ట్విస్టర్**

A synonym for cinnamon is a cinnamon synonym.

**జవాబులు**

ఈ పదమేంటి?: GARLIC


**లిటిల్ ఆర్టిస్ట్**



• వి. దీక్షిత్

## సీదా సవాల్

**కథ**




నాదర్‌గుల్ అడివికి దగ్గర్ల ఉన్న ఒక ఊళ్లె.. ఒక ఆవు ఉండేటిది. దానికి ఒక బుజ్జిదూడ ఉన్నది. ఓపారి బుజ్జిదూడకు కడుపునిండా పాలిచ్చి.. మేత కోసం మందల కలిసి.. అడివి దగ్గరికి వోయింది. పొద్దుమీకినంక ఇంటికొచ్చేటప్పుడు మందల నుంచి తప్పిపోయి.. అడివిలోకి చేరింది. తొవ్వ తప్పిన్నని బుగులు వడ్డది ఆవు. తన బుజ్జిదూడ యాదికచ్చి గుడ్లల్ల నీళ్లు తీసింది. 'అంబా!' అని గట్టిగ ఒర్రింది. ఆవు అరుపుతోని అడివిలున్న కుందేలు, జింక, కోతి భయపడ్డయి. అవి మొదటిపారి గిసొంటి అరుపు విన్నయి. తెల్లగ, ఎత్తుగ, లావుగ, కొమ్ములతోని.. బలంగ ఉన్న ఆవును మొదటిపారి జూసి భయపడ్డయి. అయినా దైర్నం నటిస్తా.. ''ఎవలు నువ్వు?!'' అని అడిగినయి. ఆవు గూడ వాటిని సూసుడు మొదటి సారే. గది గూడ భయపడుకుంటనే.. ''నన్ను ఆవు అంటరు. మాది ఈ అడివి దగ్గర్నే ఉన్న ఊరు. మేత కోసం వచ్చి తొవ్వ తప్పిన. మీకు దొరికిన'' అన్నది ఆవు. దాని నిమ్మలం చూసి కుందేలు, జింక, కోతికి దైర్నం వచ్చింది. ''నిన్ను చూస్తుంటే మమ్మల్ని సంపనీకి వచ్చిన శత్రువు తీర్న కానస్తున్నవు. నీ గురించి పులిరాజుకు చెబుతం!'' అనుకుంట, మూడూ ఆవును సుట్టుముట్టినయి. ''నా మాట నమ్మండి. నేను మీ శత్రువును కాదు. ఇంటికాడ నా బుజ్జిదూడ, నా యజమాని, నా సోపతిగాళ్లు గుర్రం, గాడిద, గొర్రె, కుక్క, బాతు, కోడి.. నా కోసం ఎదురు చూస్తుంటయి. నన్ను వదిలిపెట్టండి!'' అని బతిమ్లాడింది. దాని మాటలకు కోతి కొంచెం జాలిపడింది. అది ఆవు కండ్లలోకి చూస్త.. ''చూద్దాం! ముందుగాల గీ సీదా సవాల్‌కు జవాబు చెప్పు! నీ యజమాని జాలి లేకుంట బుజ్జిదూడతోని ఉన్న నిన్ను బైటికి తోలిండు గదా!? నీ సోపతిగాళ్లు సుత మంచోళ్లు గాదు.. అవునా!'' అని అడిగింది కోతి. ఆ మాటలకు ఆవు గుబులువడి.. ''లేదు లేదు! నా యజమాని నన్ను పాయిరంగ చూస్తడు. నేనే గాయినెకు తెల్వకుంట మందతోటి బైటికి అచ్చిన. ఇక నా దోస్తులు శానా మంచోళ్లు!'' అని చెప్పింది. ఆ జవాబు ఇన్న కోతి.. ''నువ్వు శానా మంచి దానివి. మేమే అపార్థం చేసుకున్నం. గిట్ల సీదావోతె.. మీ ఊరస్తది!'' అని చెప్పి, ఆవును సాగనంపింది. బీరిపోయి చూస్తున్న దోస్తులతోని.. ''మిత్రులారా! ఈ ఆవుతోని మనకు ఎలాంటి ప్రమాదం లేదు. ఎందుకంటే, ఎవలైతే వేరెటోళ్లలోని మంచిని నలుగురికీ చెబుతరో.. వాళ్లుగూడ మంచోళ్లే!'' అని చెప్పింది కోతి.

• పైడిమర్రి రామకృష్ణ

**జతచేయండి**

కింది బొమ్మలను వాటి సరైన నీడలతో జతచేయండి.



పిల్లలూ! మీరు గీసిన బొమ్మలు, రాసిన కథలు, జోక్స్ మాకు పంపండి. బాగుంటే ప్రచురిస్తాం. మా చిరునామా: zindagi@ntnews.com